# పత్రికా ప్రకటన

## మినీ అంగన్ వాడి టీచర్ మరియు ఆయాల పోస్టుల భర్తీ ప్రక్రియ

ఖమ్మం జిల్లా లోని (7) ఐ.సి.డి.యస్. ప్రాజెక్టులలో ఖాళీగా ఉన్న (06) మినీ అంగన్ వాడి టీచర్ల పోస్టులు మరియు (118) అంగన్ వాడి ఆయాల పోస్టులు భర్తీ చేయటానికి అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి. ప్రాజక్టు వారిగా మినీ అంగన్ వాడి టీచర్ల మరియు అంగన్ వాడి ఆయాల ఖాళీలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| క్రమ సం. | ప్రాజెక్టు పేరు | ఖాళీల సంఖ్య | | రిమార్కులు |
|---|---|---|---|---|
| | | మినీ అంగన్ వాడి టీచర్లు | అంగన్ వాడి ఆయాలు | |
| 1 | కల్లూరు | 0 | 21 | |
| 2 | కామేపల్లి | 1 | 8 | |
| 3 | ఖమ్మం (రూరల్) | 1 | 15 | |
| 4 | ఖమ్మం (అర్బన్) | 2 | 10 | |
| 5 | మధిర | 2 | 36 | |
| 6 | సత్తుపల్లి | 0 | 9 | |
| 7 | తిరుమలాయపాలెం | 0 | 19 | |
| | **మొత్తం::** | **6** | **118** | |

1. పేపర్ నోటిఫికేషన్ జారీ చేయు తేది :: **28.08.2021**
2. వెబ్ సైటులో ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించు తేదీలు: **28.08.2021** నుండి **09.09.2021 వరకు (సాయంత్రం 5.00** గం. ల లోపు)
3. దరఖాస్తు దారులు సంబంధిత ఐ.సి.డి.యస్. ప్రాజెక్టు పరిధిలో ఒరిజినల్ సర్టిఫికెట్స్ ను scrutiny చేయించు కొను తేదీలు: **17.09.2021** నుండి **24.09.2021** వరకు.

ఖాళీలు మరియు అర్హతకు సంబంధించిన పూర్తి వివరాల కొరకు **https://mis.tgwdcw.in** వెబ్ సైటు ని సందర్శించగలరు.

### I. అర్హతలు:

- అభ్యర్థిని తప్పనిసరిగా 10వ తరగతి ఉత్తీర్ణురాలై ఉండాలి.
- జనరల్ కేటగిరిలో దరఖాస్తు చేసుకొనే అభ్యర్థినులు ది. 01.07.2021 నాటికి (21) సంవత్సరాల వయస్సు నిండి, (35) సంవత్సరాల వయస్సు మించకుండా ఉండాలి.
- ఎస్.సి., ఎస్.టి.,లకు కేటాయించిన అంగన్ వాడి కేంద్రాలకు మాత్రం, అర్హులైన (21) సంవత్సరాల వయస్సు వారు లేనప్పుడు మాత్రమే (18) సంవత్సరాల వయస్సు గలవారిని పరిగణలోకి తీసుకొనబడును.
- అభ్యర్థిని తప్పనిసరిగా వివాహితురాలై ఉండాలి.

- అర్బన్ ఏరియా పరిధిలో అదే డివిజన్/వార్డ్ కి చెందిన అభ్యర్ధినులు, రూరల్ ఏరియా పరిధిలో అదే గ్రామ పంచాయితీకి చెందిన అభ్యర్ధినులు మరియు ట్రైబల్ ఏరియా పరిధిలో అదే హ్యాబిటేషన్ కు చెందిన అభ్యర్ధినులు అర్హులు.
- అర్బన్/మున్సిపాలిటీ పరిధిలో దరఖాస్తు చేసుకొనే అభ్యర్ధినులు, ఖచ్చితంగా నివాసస్థల ధృవీకరణ పత్రం లో వారు నివసించే మున్సిపాలిటీ డివిజన్/వార్డ్ సంఖ్య ఉండేలా తెచ్చుకోవాలి.

ఈ క్రింది తెలుపబడిన వికలాంగులైన అభ్యర్ధినులు కుడా దరఖాస్తు చేసుకోవచ్చు.

- వినికిడి పరికరాన్ని ఉపయోగించి వినగలిగిన వారు.
- అంధత్వం ఉన్నప్పటికీ (ఎస్కార్ట్) ఇతరుల సహాయం లేకుండా విధులు నిర్వర్తించు కోగలిగిన వారు.
- కాళ్ళు, చేతులకు సంబంధించిన అంగవైకల్యం కలిగినప్పటికి పూర్వప్రాథమిక విద్యను నేర్పుటకుగాని, పిల్లల సంరక్షణగాని ఎలాంటి ఆటంకం లేకుండా చేయగలిగినవారు.

## II. <u>జతపరచవలసిన ధృవీకరణ పత్రాలు (Scanned Copies)</u>

- పుట్టిన తేది /వయస్సు ధృవీకరణ పత్రం
- కుల ధృవీకరణ పత్రం
- విద్యార్హత ధృవీకరణ పత్రం. పదవ తరగతి మార్కుల జాబితా
- నివాసస్థల ధృవీకరణ పత్రం (Latest one year)
- అంగవైకల్యం కలిగిన వారు అయితే సదరన్ ధృవీకరణ పత్రం
- వితంతువు అయితే భర్త మరణ ధృవీకరణ పత్రం
- అనాధ అయితే అనాధ సర్టిఫికేట్
- వికలాంగులు అయినచో సంబంధించిన సర్టిఫికేట్
- ఆధార్ కార్డు

**గమనిక:** సంబంధిత అంగన్ వాడి కేంద్రానికి కేటాయించబడిన రోస్టర్ పాయింట్/కేటగిరి (Caste) వారు మాత్రమే దరఖాస్తు చేసుకొనుటకు అర్హులు.

ఖాళీలు మరియు అర్హతకు సంబంధించిన పూర్తి వివరాల కొరకు https://mis.tgwdcw.in వెబ్ సైటు ని సందర్శించగలరు.

Ch. Sandhya Rani

జిల్లా సంక్షేమ అధికారి,

స్త్రీ,శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల

సంక్షేమ శాఖ, ఖమ్మం